క్లుప్తంగా

వైభవంగా సీతారాముల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

గుడ్లూరు: మండలంలోని చెమిడిదిపాడులో రామాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి నూతన ఉత్సవ మూర్తులకు కల్యాణ మహోత్సవం గురువారం వైభవంగా కల్యాణ మహోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

కందుకూరు రూరల్: స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండో దశలో డిగ్రీలో ప్రవేశానికి ఈ నెల 28 నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం ఆవుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ గురువారం తెలిపారు. వివరాలకు 9440181727, 9440215588, 9440221228 నంబర్లను సంప్రదించాలన్నారు.

మండల సర్వసభ్య సమావేశం రేపు

వెలిగండ్ల: ఈనెల 26న శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రామన మహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈమేరకు ఎంపీడీఓ టి. సుకుమార్ తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

నిధుల కేటాయింపుపై హర్షం



మాట్లాడుతున్న గుంటక తిరుపతిరెడ్డి

వెలిగండ్ల: జెడ్పీ నిధులు అభివృద్ధి పనులకు కేటాయించడం అభినందనీయమని జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి తెలిపారు. ఒంగోలులో గురువారం జరిగిన జెడ్పీ వర్క్స్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. మండలంలోని జెడ్పీ హైస్కూల్స్‌లో వంట గదులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సౌకర్యార్థం డైనింగ్ హాల్ నిర్మించాలని ప్రతిపాదనలు పంపగా ఆమోదముద్ర వేసినట్లు తెలిపారు. సీడీపీఓ, సూపర్‌వైజర్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ



మస్టర్లు పరిశీలిస్తున్న ఏపీఓ ఉమా మహేష్

వలేటివారిపాలెం: ఉపాధి హామీ పనులను ఏపీఓ ఉమా మహేష్ గురువారం మండలంలోని అయ్యవారిపల్లి, కాకర్లపాలెం గ్రామాల్లో తనిఖీ చేశారు. అనంతరం మస్టర్లు పరిశీలించారు. మండలం మొత్తం మీద 80 శాతం పని దినాలు పూర్తయ్యాయని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు తదితరులున్నారు.

బాబా ఆలయంలో అన్నదానం

కనిగిరి రూరల్: సుదర్శన్ థియేటర్ యజమాని, దివంగత కూరపాటి శ్రీనివాసులరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు గురువారం స్థానిక సాయిబాబా మందిరంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 400 మంది తమ ఆకలి తీర్చుకున్నారు. దాతలు, వారి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

మామిడి ఎగుమతులు చేసుకోండి



భీమవరంలో మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారులు

ఉలవపాడు: మామిడి రైతులు సొంతంగా ఎగుమతులు చేసుకోవాలని అపెడా బీడీయమ్ పెద్దస్వామి మామిడి రైతులకు సూచించారు. భీమవరంలోని రైతు భరోసా కేంద్రంలో మామిడి రైతులతో మాట్లాడారు. ఏపీ సీడ్స్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, ఉలవపాడు ఉద్యాన అధికారి జ్యోతి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో లాభాలు

కనిగిరి రూరల్: సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడిని, లాభాలను పొందాలని ఉద్యానశాఖ అధికారి ఎం. అంజలి బాయి అన్నారు. వంగపాడు, గురువాజీపేట గ్రామాల్లో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఉద్యాన, వ్యవసాయ సహాయకులు, రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పారిశుద్ధ్య నిర్వహణ

● ఇ–ఆటోలను ప్రారంభించిన ఎమ్మెల్యే మానుగుంట



ఈ–ఆటోలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి

కందుకూరు: పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు, ప్రతి ఇంటికీ వెళ్లి చెత్త సేకరణ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి చెప్పారు. 10 ఎలక్ట్రానిక్ చెత్త సేకరణ ఆటోలను గురువారం ఎమ్మెల్యే స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించారు. మిగిలిన వాహనాలు కూడా రెండో విడతలో వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా కార్మికులే వీటిని నడిపాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. పాత డంపింగ్ యార్డులో చెత్త శుభ్రం చేసే కాంట్రాక్టుకు సంబంధించి టెండర్ ప్రక్రియ కూడా పూర్తవుతుందని చెప్పారు. దూబగుంటలో ఏర్పాటు చేయనున్న కొత్త డంపింగ్ యార్డు స్థలం కోర్టులో పెండింగ్ ఉన్నందున జాప్యం జరుగుతుందని వివరించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సత్వర సేవలందించేందుకే

సచివాలయ కన్వీనర్లు



మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు



పాల్గొన్న సచివాలయ కన్వీనర్లు, నాయకులు

● వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: 'ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామంలోనే అన్ని సేవలందిస్తున్నారు. ఆ సేవలను మరింత చేరువ చేసేందుకు సచివాలయ కన్వీనర్లను నియమించార'ని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు, టంగుటూరు మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు అధ్యక్షతన నియోజకవర్గంలోని ఆరు మండలాల సచివాలయ కన్వీనర్లకు ఉచిత బీమా రిజిస్ట్రేషన్, అవగాహన సదస్సులో వరికూటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరికూటి మాట్లాడుతూ.. ఒక్కో సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లను నియమించి, అందులో ఒక మహిళా కన్వీనరుకు స్థానం కల్పించి గ్రామ స్థాయిలో వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. సచివాలయ కన్వీనర్లు మరింతగా ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నారు. సచివాలయ కన్వీనర్లకు ఉచిత బీమా అందిస్తూ జగనన్న భరోసా ఇస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు లంచాలు తీసుకుని పని చేశాయన్నారు. కొండపి ఎమ్మెల్యే స్వామి ఇష్టారాజ్యంగా ప్రజా ధనం దోచుకోవడమే కాకుండా, చివరికి కేంద్ర ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన మరుగుదొడ్ల నిధులను సైతం దిగమింగాడని విమర్శించారు. ఇలాంటి ఎమ్మెల్యేను వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపి వైఎస్సార్ సీపీ జెండా ఎగరేసే విధంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు మాట్లాడుతూ పార్టీ తల్లి లాంటిదని, చిన్న చిన్న భేదాభిప్రాయాలను మనసులో పెట్టుకోకుండా అందరం కలిసికట్టుగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జరుగుమల్లి, సింగరాయకొండ, పొన్నలూరు, కొండపి, మర్రిపూడి జేసీఎస్ కన్వీనర్లు తాడికొండ రామచంద్రరావు, తన్నీరు సుబ్బారావు, పిల్లి తిరుపతిరెడ్డి, గొట్టిపాటి మురళి, పూనూరి సంజీవరావు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, పొన్నలూరు జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, పొన్నలూరు మండల పార్టీ అధ్యక్షులు పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సింగరాయకొండ వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఆరు మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం



ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు

పామూరు: రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అందించనున్న ప్రతిభా పురస్కారాలు, ప్రోత్సాహక ఉపకార వేతనాలకు అర్హులైన నాయీబ్రాహ్మణులు సెప్టెంబర్ 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మండల నాయీబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షుడు పశుపులేటి మస్తాన్‌రావు తెలిపారు. గురువారం ప్రతిభా పురస్కారాలు, ఉపకార వేతనాలు దరఖాస్తుకు సంబంధించి ప్రచార కరపత్రాలను స్థానిక కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మస్తాన్‌రావు మాట్లాడుతూ 2022–23 విద్యాసంవత్సరంలో జిల్లాలో 10వ తరగతి నుంచి పీజీ వరకు ఉత్తీర్ణత సాధించిన నాయీబ్రాహ్మణ విద్యార్థులు, వికలాంగులు, క్రీడాకారులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైనవారికి సెప్టెంబర్ 24వ తేదీ ఉదయం 9 గంటలకు ఒంగోలులోని కాపు కల్యాణమండపంలో పురస్కారాలు, ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. వివరాలకు సెల్: 6301538699 నంబరును సంప్రదించాలన్నారు.

జయహో భారత్



ఇస్రో ఆకారంలో మర్రిపూడి హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శన

మర్రిపూడి: చంద్రయాన్–3 మిషన్ విజయవంతం అయిన సందర్భంగా మర్రిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం జయహో భారత్ అంటూ శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు భరతమాతకు సెల్యూట్ చేస్తుండగా.. విద్యార్థులు ఇస్రో ఆకారంలో కూర్చుని శుభాకాంక్షలు తెలియజేశారు. హెచ్‌ఎం రెబ్బా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంకమ్మతల్లికి భారీ విరాళాలు



బాబా స్థూపానికి విరాళం అందజేస్తున్న గుళ్లా శ్రీనివాసరావు

కందుకూరు: గ్రామదేవత అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కోసం మారుమూడి వెంకటసుబ్బయ్య, రమణమ్మల తరుపు వారి కుమారులు రూ. 25,116 ఎమ్మెల్యే మానుగుట మహీధర్‌రెడ్డి సమక్షంలో అందజేశారు. ఈదుమూడి గ్రామానికి చెందిన ఆదిలక్ష్మీ రూ 25,116 ఇచ్చారు. సందిరెడ్డి నరేంద్రకుమార్, పావని దంపతులు రూ. 6,500, సూర్యనారాయణ, వెంకోషమ్మలు, తల్లపనేని నారాయణరావు, చెంచమ్మ దంపతులు, సూది కృష్ణచైతన్య, మృదువాణి దంపతులు, వలేటి లక్ష్మీనారాయణ, లక్ష్మీప్రసన్న దంపతులు ఒక్కొక్కరు రూ. 6,250 చొప్పున ఒక గ్రాము బంగారానికి విరాళంగా అందించారు. కాగా మచిలీపట్నంలోని రామ్‌రతన్‌జీ బాబా ఆశ్రమంలో నిర్మిస్తున్న 108అడుగుల బాబా స్థూపానికి మహదేవపురం గ్రామానికి చెందిన గుళ్లా శ్రీనివాసరావు, అనూరాధ దంపతులు రూ. 50,116ల విరాళాన్ని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డికి గురువారం ఆయన కార్యాలయంలో అందజేశారు.

కేంద్రం చర్యలు తగవు



సమావేశంలో మాట్లాడుతున్న హనీఫ్

పామూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సీపీఎం పశ్చిమ ప్రకాశం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో గురువారం సీపీయం సమావేశం నిర్వహించారు. ఈనెల 30వ తేదీ నుంచి సెప్టెంబర్ 04వ తేదీ వరకు తలపెట్టిన సమరభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి, సీహెచ్.వెంకటేశ్వర్లు, షేక్.ఖాసీంసాహెబ్, సయ్యద్ గౌస్‌బాషా, షేక్.అల్లాబక్షు, షేక్.మస్తాన్, పలువురు పాల్గొన్నారు.

పొగాకు రైతుల శ్రేయస్సే కర్తవ్యం



మాట్లాడుతున్న పొగాకు బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు

కందుకూరు: పొగాకు రైతుల అభివృద్ధి, శ్రేయస్సే ప్రధాన లక్ష్యమని, పొగాకు రైతుల ఆదాయం పెంచేందుకు పొగాకు బోర్డు నిరంతరం కృషి చేస్తోందని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) అద్దంకి శ్రీధర్‌బాబు తెలిపారు. కందుకూరులోని పొగాకు వేలం కేంద్రాల్లో పొగాకు అమ్మకాల ముగింపు సందర్భంగా గురువారం నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

2022–23 పంట సీజన్‌కు సంబంధించి కందుకూరులోని రెండు పొగాకు వేలం కేంద్రాల్లో నిర్వహించిన వేలంలో 24.57 మిలియన్ కేజీల పొగాకు అమ్మకాలు జరిగినట్లు ఈడీ తెలిపారు. ఈడీ శ్రీధర్‌బాబును రైతులు సన్మానించారు. పొగాకు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్, ఆర్ ఎం లక్ష్మణరావు, వేలం నిర్వహణాధికారి రాజగోపాల్‌రెడ్డి, బోర్డు సిబ్బంది, రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఓటు కోసం దరఖాస్తు చేసుకోండి

సీఎస్‌పురం (పామూరు): ఓటు ఆవశ్యకత గుర్తెరిగి నియోజకవర్గంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు నూతనంగా ఓటు కోసం తక్షణం దరఖాస్తు చేసుకోవాలని కనిగిరి ఆర్డీవో తోట అజయ్‌కుమార్ అన్నారు. శీలంవారిపల్లె కదిరి బాబూరావు ఉద్యానవన, వ్యవసాయ కళాశాలల్లో గురువారం తహసీల్దార్ షేక్ నాగూర్ మీరా అధ్యక్షతన ఓటు నమోదు కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యానవన కళాశాలల డీన్స్ డాక్టర్ నున్నా త్రిమూర్తులు, డాక్టర్ పి.వీరన్నగౌడ్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ

సింగరాయకొండ: సెబ్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై దయాకర్‌ను కులం పేరుతో దూషించిన విషయమై ఈనెల 21వ తేదీన ముగ్గురు వ్యక్తులపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన విషయం తెలిసిందే. దీనిపై గురువారం ఒంగోలు ట్రాఫిక్ డీఎస్పీ విక్రమ్ శ్రీనివాస్ విచారణ చేపట్టారు. సెబ్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై దయాకర్‌తోపాటు అక్కడి సిబ్బందిని విచారించారు. ఆయన వెంట ఎస్సై టి.శ్రీరామ్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

వలేటివారిపాలెం: మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహన సదస్సు పోకూరులో గురువారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో నిర్వహించారు. ఇలాంటి వాటిని గుర్తిస్తే 14500 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు ఇవ్వొచ్చని తెలిపారు. సిబ్బంది పీవీ సుబ్బయ్య, బాషా పాల్గొన్నారు.

13 ఆటోలు సీజ్

ఉలవపాడు: మండల పరిధిలో నిబంధనలు అతిక్రమించి తిరుగుతున్న 13 ఆటోలను సీజ్ చేసినట్లు ఎస్సై బాజిరెడ్డి గురువారం తెలిపారు. వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

స్కేలింగ్‌పై అవగాహన



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

కనిగిరి రూరల్: సహకార శాఖ ఆధ్వర్యంలో పీఏసీఎస్‌లల్లో అమలు జరిగే స్కేలింగ్ ప్రోగ్రాంపై గురువారం స్థానిక ఏఎంసీ కార్యాలయ అవరణలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఎస్‌డీఎల్‌సీఓ డి. థామస్, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, డీసీఓ పాలి శెట్టి రాజశేఖర్, డీఎల్ సీఓ కె. వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ ఎస్ఎల్ఎన్‌టీ శ్రీనివాస్, సంగు సుబ్బారెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు

గుడ్లూరు: రోడ్డు ప్రమాదంలో ఐషర్ లారీ డ్రైవర్ మృతికి కారణమైన టిప్పర్ లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాదరెడ్డి గురువారం తెలిపారు. బుధవారం తెల్లవారు జామున మండలంలోని శాంతినగర్ వద్ద ముందు పోతున్న ఐషర్ లారీని వెనుక నుంచి టిప్పర్ ఢీ కొనడంతో రోడ్డుపై పడ్డ డ్రైవర్ శ్రీనివాసరావు మీద టిప్పర్ ఎక్కడంతో అతను మృతి చెందిన సంగతి తెలిసిందే.

వైభవంగా కోదండరామ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



పూజల్లో పాల్గొన్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు, నాయకులు, భక్తులు

పామూరు: మండలంలోని దూబగుంట్లలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండరామస్వామి ఆలయంలో సీతా, లక్ష్మణ, హనుమన్ సమేత శ్రీకోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం నిర్వహించారు. నాభిశిల, గమిడిరాళ్లు ప్రతిష్ఠగాంచారు. రెడ్డి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సర్పంచ్ కందుల శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ కోరె బ్రహ్మానందరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు



కౌన్సెలింగ్ ఇస్తున్న ఐసీడీఎస్, మహిళా పోలీస్, ఎన్‌జీవో

పామూరు: బాల్యవివాహాలు చేసినా.. ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి, మహిళా పోలీస్ విజయలక్ష్మి హెచ్చరించారు. నిమ్మచెట్లపల్లెలో బాల్యవివాహం జరిపిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఐసీడీఎస్ యన్‌జీవో స్వయం కృషి స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు షేక్.నాయబ్‌రసూల్‌తో కలిసి నిమ్మచెట్లపల్లె గ్రామానికి వెళ్లారు. అక్కడ 17 సంవత్సరాల బాలికకు వివాహం తలపెట్టిన తల్లిదండ్రులు గంధం దయాకర్, సునీత దంపతులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బాల్యవివాహాలు నేరమన్నారు. బాలికలకు 18, పురుషులకు 21 సంవత్సరాలు నిండాలన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు లేదా 1098 హెల్ప్‌లైన్ నంబర్‌కు తెలియజేయాలన్నారు. ఏఎన్‌యం మహాలక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



హనుమంతాపురంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి

హనుమంతునిపాడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు ప్రతి సచివాలయ గ హ సారథి, సచివాలయ కన్వీనర్లు పార్టీ బలోపేతానికి కష్ట పడి పని చేయాలని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. గురువారం హనుమంతాపురం, వేములపాడు సచివాలయాల్లో గృ హసారథులకు, సచివాలయ కన్వీనర్లకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ. 10 లక్షల ప్రమాద బీమా ప్రకటించిదన్నారు. మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, మండల సచివాలయ గ హసారథుల కన్వీనర్ ఎం. తిరుపతయ్య, ఎంపీటీసీ తానిగుండాల తిరుపతరెడ్డి, బీసీ సెల్ నాయకులు కేతిబోయిన వెంకటకాశయ్య, చెక్కా రాము, వెంకటరెడ్డి, సర్పంచ్ పి.శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

కౌలు వేలానికి ఏర్పాట్లు



మాట్లాడుతున్న ఎండోమెంట్ ఏసీ శ్రీనివాస రెడ్డి

పామూరు: దేవాలయ భూములు, గదులకు కౌలు వేలం నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎండోమెంట్ ఏసీ పోరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక మదన వేణుగోపాలస్వామి ఆలయాన్ని గురువారం సందర్శించిన ఆయన పూజల్లో పాల్గొన్నారు. వేణుగోపాలస్వామి, వల్లీసమేత భుజంగేశ్వరస్వామి ఆలయాల భూములకు, పామూరులోని ఆలయానికి చెందిన గదులకు కౌలు వేలం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎక్కడైనా ఆలయ భూముల్లో నివాసాలు కట్టినా నూతన చట్టం ప్రకారం వాటిని స్వాధీనం చేసుకుంటామన్నారు. గతంలో దేవస్థానానికి భక్తులు ఇచ్చిన భూములు, ప్లాట్లు అమ్మకాలు జరిపినట్లు తన దృష్టికి వచ్చిందని దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

ఈవో నర్రా నారాయణ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ గర్రె సత్యనారాయణ, ఆలయ చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, కమిటీ పశుపులేటి రఘురాం, తిరుపతయ్య పాల్గొన్నారు.

వైభవంగా వెంకయ్య స్వామి ఆరాధన



వెంకయ్య స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

జరుగుమల్లి: మండలంలోని కె.బిట్రగుంట గ్రామంలో పాలేరు సమీపంలోని భగవాన్ వెంకయ్య స్వామి ఆలయంలో గురువారం ఆరాధన, పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. భగవాన్ వెంకయ్య స్వామిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ధర్మకర్త కళ్లగుంట శ్రీనివాసులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రకృతి సాగు.. పోషకాలు బాగు



పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆకుకూరల విత్తనాలు నాటుతున్న ఎస్సై

జరుగుమల్లి: ప్రకృతి సాగు లాభసాటిగా ఉంటుందని ఎస్సై వి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. జరుగుమల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలోని ఖాళీ ప్రదేశంలో గురువారం కూరగాయల విత్తనాలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పురుగుమందులు లేకుండా సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంటీ బి.ఎస్తేరమ్మ, యూనిట్ ఇన్‌చార్జి పోకూరి పెద్దిరాజు, సుధారాణి, మాల్యాద్రి, ధనమ్మ, వెంకటరమణ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

గుండ్లసముద్రంలో నేడు మెగా రుణమేళా

మర్రిపూడి: మండలంలోని గుండ్లసముద్రంలోని రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మెగా రుణమేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి శ్రావణి తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తున్న ఈ రుణమేళాలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు, సహాయ సంచాలకులు, మండల స్థాయి అధికారులు, పీడీసీసీ బ్యాంక్ మేనేజర్ పాల్గొంటారని గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గుండ్లసముద్రం, రేగలగడ్డ పంచాయతీలల్లోని మహిళా రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.